## నటుడు మనోజ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలి

అమరావతి,ప్రముఖ హిందీ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ గారు మరణం బాధాకరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తున్నాను. మనోజ్ కుమార్ భారతీయ చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. తను రూపొందించిన చిత్రాల్లో జాతీయ భావాలను ప్రస్ఫుటంగా... ప్రేక్షకుల మనసుల్ని హత్తుకొనేలా చూపించారు. 'ఉపకార్' చిత్రం ఈ రోజు చూసినా ? నాటి 'జై జవాన్ జై కిసాన్' నినాద నేపథ్యం, ప్రభావం తెలుస్తాయి. రోటీ కపడా ఔర్ మకాన్, క్రాంతి లాంటి చిత్రాలు కూడా అయిదు దశాబ్దాలకు పూర్వం ఉన్న మన సమాజ పరిస్థితులకు అద్దంపడతాయి. దేశం అంటే ప్రేమాభిమానాలు కలిగిన నటుడు, దర్శకుడు అయన.


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 05-04-2025 సంపుటి : 06 సంచిక : 326 పేజీలు : 8 వెల : రూ 1-00

# మంగళగిరి అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయం



అమరావతి: మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో 'మన ఇల్లు - మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. రెండో రోజు శాశ్వత ఇంటి పట్టాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అందజేశారు. ఇవాల్టి నుంచి 12వ తేదీ వరకు నియోజకవర్గంలో 'మన ఇల్లు - మన లోకేష్' కార్యక్రమం జరుగనుంది. పేదలకు స్వయంగా శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ పంపిణీ చేస్తున్నారు. యర్రబాలెం గ్రామానికి చెందిన 248మందికి శాశ్వత ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఇవాళ మధ్యాహ్నం నుంచి నీరుకొండ గ్రామానికి చెందిన 99మందికి, రత్నాల చెరువుకు చెందిన 199మందికి శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్నారు. మొత్తంగా 546 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇంటి పట్టాలను నారా లోకేష్ ఉచితంగా అందజేయనున్నారు. సొంత ఖర్చులతో బట్టలు పెట్టి మరీ లబ్ధిదారులకు ఇంటి పట్టాలను లోకేష్ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మీడియాతో మాట్లాడారు. మంగళగిరిలో దశాబ్దాల సమస్యకు పదినెలల్లో పరిష్కారం చూపామని అన్నారు. తొలి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న మూడు వేలమందికి శాశ్వత పట్టాలు అందజేస్తామని అన్నారు. మంగళగిరి ప్రజల కోసం 26 సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సూపర్ 6 హామీలు ఓ పద్ధతి ప్రకారం అమలు చేస్తానే... మంగళగిరిలో ఏ సమస్య లేకుండా చూసుకుంటానని మాటిచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ 13వ తేదీన మంగళగిరిలో వందపడకల ఆస్పత్రికి భూమి పూజ చేసి వచ్చే ఏడాది ఏప్రిల్ 13వ తేదీకి ప్రారంభిస్తామని అన్నారు. కుప్పంతో పాటు మంగళగిరిని కూడా తెలుగుదేశం కంచుకోటగా మారుస్తామని సీఎం చంద్రబాబుకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. మంగళగిరి పేదలకు ఇంటి పట్టాల పంపిణీ రెండున్నర దశాబ్దాల కల అని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన పదినెలల్లో ఇంటిపట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టామని అన్నారు. తమకు ఎవరి ద్వారా లబ్ధి చేకూరిందో ప్రజలు గుండెల మీద చేయి వేసి ఆలోచించుకోవాలని చెప్పారు. ఓడిన చోటే గెలిచి చూపాలని మంగళగిరిపై ప్రత్యేక దృష్టి సారించానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## సచివాలయంలో అగ్నిప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

అమరావతి, ఏప్రిల్ 4:- వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో తెల్లవారుజామున చోటు చేసుకున్న అగ్నిప్రమాద ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంమంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందని, ఏ సమయంలో చోటు చేసుకుందని సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రతిచోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

# యూనస్‌తో మోదీ భేటే..

### బంగ్లాలో హిందువుల భద్రతపై ప్రస్తావన



న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ చీఫ్ అడ్వయిజర్ మహమ్మద్ యూనస్ తో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీభేటీ అయ్యారు. షేక్ హసీనా పదవీచ్యుతురాలై ఇండియాలో ఆశ్రయం పొందినప్పటి నుంచి బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారుతో ప్రధాని మోదీ భేటీ కావడం ఇదే మొదటిసారి. బ్యాంకాక్‌లో బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా వీరురువురూ సమావేశమయ్యారు. ఇటీవల కాలంలో బీజింగ్‌కు బంగ్లా చేరువవు తుండటం, బంగాల్లో మైనారిటీలు ముఖ్యంగా హిందువులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఉభయుల భేటీ ప్రాధాన్య తనను సంతరించుకుంది. సుస్థిర, ప్రగతిశీల, ప్రశాంత, ప్రజాస్వామ్య బంగ్లాదేశ్‌కు తమ మద్దతు ఉంటుందని, ప్రజలే కేంద్రంగా ఉంటే సంబంధాలకు భారత్ ప్రాధాన్యమిస్తుందని ఈ భేటీలో మోదీ పునరుద్ఘాటించినట్టు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రి తెలిపారు. ''బంగ్లాదేశ్‌తో సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను భారత్ కోరుకుంటోందని ప్రధాని తెలియజేశారు. సరిహద్దుల్లో అక్రమ వలసలను నియంత్రించాలిని కోరారు. సరిహద్దు భద్రత, సుస్థిరత కాపాండేంజుకు చొరబాట్లను అడ్డుకోవాలని కోరారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై, ముఖ్యంగా హిందువులపై జరుగుతున్న దాడులపై ఆందోళనను కూడా యూనస్ దృష్టి తీసుకువెళ్లారు" అని మిస్రి తెలిపారు. ఇటీవల కాలంలో భారత్‌లోని ఈశాన్య రాష్ట్రలపై యూనస్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, చైనాకు దగ్గరవుతున్నట్టు సంకేతాలు ఇవ్వడం వంటివి చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో భారత ప్రధానితో సమావేశానికి ఎదురుచూస్తున్నట్టు బంగ్లా విదేశాంగ శాఖ ఇటీవల పేర్కొంది. 2024 ఏప్రిల్‌లో యూనస్ బంగ్లా పగ్గాలు చేపట్టారు. 2024 ఆగస్టు 5 నుంచి 2025 మార్చి 23 వరకూ 2,400కు పైగా మైనారిటీలకు సంబంధించిన ఘటనలు బంగ్లాలో చోటుచేసున్నాయి. హత్యలు, దహనకాండలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం చేయాలని బంగ్లాదేశ్‌కు పలుమార్లు విజ్ఞప్తి చేసింది. ఈ ఘటనలపై విచారణకు ఆదేశించాలని కోరింది.

# బీజేపీతో కలిసి బాబు,జగన్,పవన్ లు పోలవరం ప్రాజెక్ట్ ను చంపేశారు



### ఫేజ్ 2 అనేది పచ్చి అబద్ధం
### దాదాపు 22 వేల కోట్ల కోసం రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీ దెబ్బతీసింది
### ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మోసం చేయకండి
### వైఎస్ షర్మిలా రెడ్డి

విజయవాడ, రాష్ట్ర విభజన తర్వాత విభజన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదు. బీజేపీ గత 10 ఏళ్లుగా మోసం చేస్తుంది. ప్రత్యేక హోదా ఏపీ కి అతి ముఖ్యమైనది. 2014 లో ప్రత్యేక హోదా 10 ఏళ్లు ఇస్తామని మోడీ హామీ ఇచ్చారు. పోలవరం మొత్తం కేంద్రమే కడుతుందని చెప్పారు. ఇచ్చిన హామీలు ఒక్కదానికి దిక్కులేదని ఏసీపీపీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. హోదా తో పాటు రాష్ట్రానికి పోలవరం అంతే ముఖ్యం. పోలవరం ఆంధ్ర జీవనాడి. రైతులకు ఊపిరి. ఇవ్వాల్టి వరకు ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. దీనికి భాధ్యత ఎవరు? పోలవరం వైఎస్సార్ కల. వైఎస్సార్ ముఖ్యమంత్రి అయ్యాక అన్ని అనుమతులు తీసుకు వచ్చి పనులు ప్రారంభించారని అన్నారు. 2014 లో కాంగ్రెస్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ ను జాతీయ ప్రాజెక్టు గా గుర్తించింది. 2019 లో అధికారంలో వచ్చిన బాబు కేవలం 17 శాతం పనులు చేశారు. ప్రాజెక్ట్ అంచనా ను అమాంతం పెంచారు. 50 వేల కోట్లకు పెంచేశారు. జగన్ అధికారం లో వచ్చాకా పోలవరం పనులు 3 శాతం దాటలేదు. తండ్రి ఆశయాన్ని జగన్ ముందుకు తీసుకు వెళ్ళలేదని అన్నారు. ఇప్పుడు బీజేపీ పోలవరం పై గేమ్ ఆడుతుంది. చంద్రబాబు మళ్ళీ బీజేపీ తో పొత్తు పెట్టుకొని పోలవరం ప్రాజెక్ట్ కి ద్రోహం చేస్తున్నారు. చంద్రబాబు పగలు పడిన గోతిలో రాత్రి పడ్డారు. అందరు కలిసి పోలవరం ప్రాజెక్ట్ స్వరూపం మార్చేశారు. జగన్ ,బాబు ఇద్దరు బీజేపీ కి లొంగిపోయారు. ప్రాజెక్ట్ ఫుల్ స్టోరేజ్ కెపాసిటీ 45 నుంచి 41 మీటర్ల కు కుదించారు. 41 మీటర్ల ఎత్తులో మాత్రమే ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని చూస్తున్నారని అన్నారు. 41.15 ఎత్తులో నిర్మాణం అని కేంద్రం పోలవరం వెబ్ సైట్ లో పెడితే...ఎంపీలు నోరు మూసుకొని కూర్చున్నారు. ప్రాజెక్ట్ బ్యారేజ్ గా...లిఫ్ట్ ఇరిగేషన్ గా మిగిలి పోయే ప్రమాదం ఉంది. ఇది రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న కుట్ర. ఈ కుట్రలో భాగం బాబు,జగన్,పవన్. 41 మీటర్ల ఎత్తులో నిర్మాణం జరిగితే 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందదు. 41 మీటర్ల ఎత్తులో కూడా ప్రయోజనాలు తగ్గవు అనేది కూటమి చెప్తున్నది అబద్ధం. ఫేజ్ 1 లో ఎన్ని ఎకరాలు... ఫేజ్ 2 లో ఎన్ని ఎకరాలు.. కూటమి ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు.

# తెలుగమ్మాయికి అత్యుత్తమ అవార్డు



ఢిల్లీ: వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో తెలుగు యువత ప్రతిభ చాటారు. బెస్ట్ యూత్ పార్లమెంటేరియన్ అవార్డును వి. లాస్యప్రియ సాధించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఉత్తమ సమాధానం ఇచ్చినందుకు ఈ అవార్డు గెలుచుకున్నారు. "వన్ నేషన్ - వన్ ఎలక్షన్" అంశంపై అడిగిన ప్రశ్నకు లాస్యప్రియ సమాధానం ఇచ్చారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంఏ (పొలిటికల్ సైన్స్)ను లాస్యప్రియ చదువుకుంటున్నారు. యూత్ పార్లమెంట్‌కు ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురిని కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఎంపిక చేసింది. ఏపీ నుంచి లాస్యప్రియతో పాటు జ్యోత్స అర్థాకుల, ఎం. శివాని లహరి ఎంపికయ్యారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు యూత్ పార్లమెంట్ ఈవెంట్ ఢిల్లీలో జరిగింది. కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవియా, రక్షా ఖడ్సే చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.

# ఏపీ సచివాలయంలో అగ్ని ప్రమాదం

విజయవాడ, ఏప్రిల్ 4, ఏపీ రాజధాని అమరావతిలో ఏం జరిగింది? జరుగుతోంది? సచివాలయంలో అగ్నిప్రమాదం వెనుక కారణమేంటి? ఈ ఘటన వెనుక ఎవరైనా ఉన్నారా? కేవలం రెండో బ్లాక్‌లో మంటలు ఎగిసిపడడంపై పాత్ర సూత్రదారులు ఎవరైనా ఉన్నారా? ఇది ప్రమాదమా? లేదైనా కుట్ర జరిగిందా? అనే కోణంలో విచారణ మొదలైపోయింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి సచివాలయంలోని రెండో బ్లాక్‌లో శుక్రవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రెండో బ్లాక్‌లో బ్యాటరీలు ఉండే ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. అగ్ని ప్రమాదం విషయం తెలియగానే ఎస్పీఎఫ్ సిబ్బంది ఫైర్ సేఫ్టీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే సచివాలయంలోని రెండో బ్లాక్ వద్దకు చేరుకున్న సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దాదాపు గంటన్నర పాటు సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్టు తెలుస్తోంది. అయితే సచివాలయంలోని రెండో బ్లాక్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి అనిత, ఆర్థిక మంత్రి కేశవ్, టూరిజం మంత్రి కందుల దుర్గేశ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్ కార్యాలయాలు ఉండడంతో చాలామందికి అనుమానాలు మొదలయ్యాయి. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందా? లేక మరేదైనా కుట్ర కోణం ఉందా? ఈ ఘటనపై హోంమంత్రి విచారణకు ఆదేశించడంతో పోలీసులు విచారణ మొదలుపెట్టారు. అగ్నిప్రమాదం గురించి వెంటనే సీఎం, డిప్యూటీ సీఎంలకు సమాచారం ఇచ్చినట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎలుకలు వైర్లు కొరకడం వల్లే ఘటన జరిగినట్టు ప్రాథమికంగా అధికారులు అంచనాకు వచ్చారు. అయితే కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫైర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు అలర్ట్ అలారం ఎందుకు మోగలేదు? ఈ క్రమంలో ఘటనను గుర్తించడంతో కాస్త ఆలస్యమైంది.

# ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్యపై పవన్ రియాక్షన్



అమరావతి, ఏప్రిల్ 4: ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్య ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమన్నారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని.. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారన్నారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారని తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయుడాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోంశాఖ మంత్రి అనిత, డీజీపీకి తెలియజేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం దీపక్ వేధింపులతో అధిక మోతాదులో మత్తుమందు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ నాగాంజలి చికిత్స పొందుతూ మృతిచెందింది. 12 రోజుల పాటు వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడిన ఆమె.. చివరకు ఓడిపోయింది.

# పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పండుగ

### నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించినఎమ్మెల్సీ నాగబాబు గొల్లప్రోలు తాగునీటి సరఫరా కేంద్రంలో పూర్తయిన అభివృద్ధి పనులు
### గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ప్రారంభం

పిఠాపురం,పిఠాపురం నియోజకవర్గంలో కోలాహలంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించారు. అయన చొరవతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. అందులో భాగంగా రూ. 28.5 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన గొల్లప్రోలు మండల నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలసి ప్రారంభించారు. అనంతరం గొల్లప్రోలు హెడ్ వాటర్ వర్క్స్ లో రూ. 65.24 లక్షలతో మంచినీటి సరఫరా కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. పంప్ హౌస్ లో మోటార్ల పని తీరుని పరిశీలించారు. అనంతరం గొల్లప్రోలు పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ ని ప్రారంభించారు. క్యాంటిన్‌లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు.

# సంపాదకీయం

శనివారం 05-04-2025

## వక్ఫ్ సవరణలకు మోక్షం

వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం లభించింది. సుధీర్ఘ చర్చలు, వాదనల తర్వాత కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బిల్లుని బుధవారం దిగువసభ ఆమోదించగా ఎగువ సభ గురువారం ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. రాజ్యసభలో ఈ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశ పెట్టి చర్చ ప్రారంభించారు. కొందరు విపక్ష ఎంపీలు బిల్లుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు. అయితే.. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీసేలా నిబంధనలు ఈ బిల్లులో లేవని కేంద్ర మంత్రి చెప్పారు. సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు. దీంతో పాటు.. వక్ఫ్ ఆస్తులకు సాంకేతికతను ప్రవేశపెట్టి.. బోర్డు పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అసలు ఈ బిల్లుకు, మతానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు కిరణ్ రిజూజు. 2004లో 4.9 లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షలకు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాలను తాము నెరవేర్చడానికే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారాయన. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కూర్పుపై వ్యక్తమవుతున్న అనుమానాలకు కూడా ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిమేతరులు ఎక్కువమంది ఉంటారనే భయం అవసరం లేదని చెప్పారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి బీజేపీ ఈ బిల్లు తెచ్చిందని ఆరోపించింది. జేపీసీలో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సును ఈ బిల్లులో ఎందుకు పెట్టలేదని నిలదీసింది కాంగ్రెస్ పార్టీ. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చడమే ఈ బిల్లు ఉద్దేశ్యమని ఆరోపించింది. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. దేశంలో నెలకొన్న మతసామరస్యాన్ని దెబ్బతీయవద్దని మల్లిఖార్జున్ ఖర్గే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. ఆ తర్వాత అక్కడ కూడా ఆమోదం పొందింది. దీంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించినట్టు అయింది. రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. వక్ఫ్ సవరణ బిల్లుపై రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ముస్లింలను అణగదొక్కడం, వారి వ్యక్తిగత చట్టాలు, ఆస్తి హక్కులను ఆక్రమించుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాయడానికి వినియోగిస్తున్న ఆయుధంలా ఉందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, దాని మిత్రపక్షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ఇప్పుడు ముస్లింలపై జరుగుతున్న దాడి భవిష్యత్‌లో ఇతర వర్గాలపై కూడా జరగొచ్చని అన్నారాయన. వక్ఫ్ ట్రిబ్యునళ్ల నుండి ముస్లిం చట్టంలో నిపుణుడిని తొలగించడం వల్ల వక్ఫ్ సంబంధిత వివాదాల పరిష్కారంపై ప్రభావం పడవచ్చనే ఆందోళన కూడా ఉంది. ఆచరించే వ్యక్తులకు మాత్రమే వక్ఫ్ ఇచ్చేవిధంగా పరిమితం చేస్తుంది. అలాంటి నిబంధన ఎందుకనేది మాత్రం అస్పష్టంగా ఉంది. ఈ విధానం వల్ల ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలం ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు.. ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉన్న వారికి మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తుందని కొందరు అంటున్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చెప్పే సమానత్వ హక్కును ఉల్లంఘించే అవకాశం వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ. 1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు పార్లమెంట్ లో పాసయితే వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు వస్తాయి. ప్రస్తుతం అమలులో ఉన్న వక్ఫ్ చట్టాన్ని 1995లో రూపొందించారు. ఆ తర్వాత ఇప్పుడు సవరణ చేపట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు -2024 పార్లమెంట్ ముందుకొచ్చింది. సవరణ బిల్లు పాసయితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇస్లాం సంప్రదాయం ప్రకారం ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానాన్ని, ఇచ్చే విరాళాన్ని వక్ఫ్ గా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తులు భగవంతుడికి చెందుతాయని వారు నమ్ముతారు. ఢిల్లీ సుల్తానులనుంచి వక్ఫ్ సంప్రదాయం మొదలైంది. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తున్నారు. వక్ఫ్ భూముల్ని.. మసీదులు, మదర్సాలు, షాదీమంజిల్ లు, అనాథ ఆశ్రమాలు, శ్మశాన వాటికలకోసం వినియోగిస్తున్నారు. అయితే వక్ఫ్ ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయనేది ప్రధాన ఆరోపణ. వక్ఫ్ బోర్డ్ సమర్థంగా వాటిని నిర్వహించలేకపోవడం వల్లే అవి అన్యాక్రాంతం అయ్యాయని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సచార్ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతంలో ఉన్నాయి. 13వేల ఆస్తులపై కోర్టు కేసులున్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి తగిన సమాచారమే లేదు. సో.. ఇంత నష్టం జరుగుతున్నా చూస్తూ ఊరుకోవాలా అనేది ఎన్డీఏ ప్రభుత్వం వేస్తున్న ప్రశ్న. వక్ఫ్ ఆస్తుల్ని పరిరక్షించేందుకు కొత్త చట్టం పనికొస్తుందని అంటున్నారు నేతలు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డ్ లు ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని బోర్డులు వక్ఫ్ ఆస్తులని నిర్వహిస్తుంటాయి.

## సపర్యలు చేసిసొంత గూటికి చేర్చిన స్ఫూర్తి సేవా సమితి..



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-ఏప్రిల్ 4 డోన్ పట్టణం గాంధీ నగర్ కి చెందిన వెంకట లచ్చమ్మ అనే డెబ్బై ఏళ్ల వృద్ధురాలికి కొంత మతిస్థిమితం లేకపోవడంతో నాలుగు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్ళిపోయి కొత్త బస్టాండ్ ఎదురుగా ఉండే మసీదు ప్రాంతంలో ఆహారం నీళు లేక అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆ వృద్ధురాలికి స్థానికుల సమాచారం మేరకు స్ఫూర్తి సభ్యులు సపర్యలు చేసి వృద్ధురాలిని స్థానిక పద్మావతి వృద్ధాశ్రమంలో చేర్పించారు. అనంతరం ఆ వృద్ధురాలి ఫొటోలను వాట్సాప్ స్టేటస్ లో పెట్టగా ఆ వృద్ధురాలు మా తల్లి అని, ఆమెకు మతిస్థిమితం సరిగా లేకపోవడంతో బయటకు వచ్చేసిందని జరిగిన పరిస్థితిని ఆ వృద్ధురాలి కుమారుడు రామాంజనేయులు తెలుపగా ఆశ్రమంలో ఉన్న వృద్ధురాలిని ఆమె కుమారుడుకి అప్పగించడం జరిగింది. వృద్ధాప్యంలో ఉన్న తల్లితండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాలని అది మానవ ధర్మమని స్ఫూర్తి సభ్యులు అన్నారు. బయటకు వెళ్ళిపోయిన తన తల్లికి సపర్యలు చేసి ఆదుకొని ఇంటికి చేర్చిన స్ఫూర్తి టీమ్ కి, ఆశ్రయం ఇచ్చిన పద్మావతి వృద్ధాశ్రమం వారికి రామాంజినేయులు అతడి కుటుంబ సభ్యులు కన్నీటి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మధు, శివయ్య, సురేష్, ఆటో మహేష్, వృద్ధాశ్రమం నిర్వాహకులు పద్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు...

## వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన రైతు సంఘం, సిపిఎం జిల్లా నాయకులు

**అకాల వర్షం వల్ల పంటలునష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించండి .**

నంద్యాల గురువారం సాయంత్రం,రాత్రి కురిసిన అకాల వర్షాల వల్ల పూర్తిగా పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి .రామచంద్రుడు, సిపిఎం జిల్లా నాయకులు ల.బాల వెంకట్ రైతుసంఘం నాయకులు రామకృష్ణ, ప్రభుదాస్ లు ప్రభుత్వాన్ని ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు వారు నంద్యాల మండలంలో బిల్లాలాపురంగ్రామంలో వరి పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. సుమారు 100 ఎకరాలలో పాలు పోసుకునే దశలో పూర్తిగా కిందికి పడిపోయి, ఏమాత్రం పెట్టుబడి కూడా రైతులకు అందకుండా పోయే విధంగా పంటనష్టం జరిగిందన్నారు. అత్యధికంగా పేద రైతులు, కౌలు రైతులు తీవ్రంగా పంట నష్టపోయిన పోయారు. నష్టపోయిన రైతులు తమ గోడును రైతుసంఘం నాయకులకు విన్నవించారు. ఈ



సందర్భంగా రైతు సంఘం నాయకులునంద్యాల మండలఅగ్రికల్చర్ ఆఫీసర్ గారితో ఫోన్లో మాట్లాడి వెంటనే నష్టపోయిన పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి పంపాలని, వెంటనే నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నంద్యాల మండలం తో పాటు బండి ఆత్మకూరు ,మహానంది మండలాల్లో వరి పంట చేతికి వచ్చిన దశలో పూర్తిగా నేలపాలై , తీవ్రమైన నష్టం వాటిలిందని, పెట్టుబడుల కోసం ఎకరాకు 40 వేల రూపాయల వరకు షుగర్ లెస్ ఓరి పంటకు పెట్టుబడిగా పెట్టారని, వీటికి తోడు ఎకరాకు 14 బస్తాలు కౌలు ఒప్పుకున్నారని, కనీస పెట్టుబడులు కూడా రాకుండా పూర్తిగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే అండగా నిలబడి, వారికి ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. అలాగే మహానంది మండలంలో అరటి తోటలు పూర్తిగా గాలికి పడిపోవడం వల్ల తీవ్రమైన నష్టమే జరిగిందన్నారు. కావున జిల్లాలోని వ్యవసాయ అధికారులు మరియు ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వర్షాల వల్ల నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి, నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి, వారికి నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో ఐదు సంఘం నాయకులు తో పాటు వరి పంట దెబ్బతిన్న బిల్లాలాపురం గ్రామ రైతులు దిబ్బన్న ,పెద్ద నాగరాజు, ఎన్ రామకృష్ణుడు, చిన్న మదర్సా, జంగిటి కృష్ణయ్య, విజయరాజు, మద్దిలేటి తదితర రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు

## నంద్యాల ఎస్పీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్ల అందజేత....

**సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత....**

నంద్యాల నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆధ్వర్యంలో సిబ్బంది సంక్షేమం కోసం వేసవి కాలంలో ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ పాయింట్స్ లలో మండుచున్న ఎండల్లో వేసవి తాపానికి తట్టుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి మరియు ఎండ వేడిమి వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు,వడదెబ్బ తగలకుండా ఉండేందుకు నంద్యాల కాత్యాయని మెడికల్ స్టోర్ మరియు సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ సౌజన్యంతో సిబ్బందికి నాణ్యమైన మిల్టన్ సెల్లో వాటర్ బాటిల్,కళ్ళజోడు, క్యాప్, సన్ స్క్రీన్ క్రీమ్, ఎలక్ట్రోల్ ప్యాకెట్స్ ను వాటిని క్యారీ చేయడానికి బ్యాగ్ ను నేడు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ కిట్లను అందజేసిన కాత్యాయని మెడికల్ స్టోర్ మరియు సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ నంద్యాల పోలీస్ శాఖ తరపున ఎస్పీ ధన్యవాదములు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తోపాటు సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ సెవెన్ హిల్స్ హాస్పిటల్ డైరెక్టర్ సుధా మోహన్ రెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా , సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్న ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ వేడుకలు ప్రారంభం..



విభారే న్యూస్ ఏప్రిల్ 04 కర్నూలు జిల్లా ప్రతినిధి..శుక్రవారం రోజు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ వేడుకల్లో భాగంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో 27 మంది ముత్తైదువులతో తలంబ్రాల బియ్యం కలపటం జరిగింది. ఆదివారం ఉదయం 9:30 గంటలకు కల్యాణోత్సవం ప్రారంభం అందరూ ఆహ్వానితులే. అని దేవాలయం వారు తెలియజేశారు..ప్రధానంగా 2500-/కంకణ సంకల్పం 516/-

## ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే..



విభారే న్యూస్ ఏప్రిల్ 04 ఎమ్మిగనూరు..ఎమ్మిగనూరు ప్రభుత్వ అతిథి గృహం నందు ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ని శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. అనంతరం ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలంలో ఉన్న తాగునీరు, రెవెన్యూ,సంబంధించిన అంశాలపై అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, డిఎల్పిఓ నూర్జహాన్, తాసిల్దార్లు శేష ఫణి, శ్రీనివాసులు, కుమార స్వామి,మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి,ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అరణ్య స్విమ్మింగ్ పూల్ ప్రారంభం



కడప కడప నగరంలోని పెన్నా కాంపౌండ్ ఎదురుగా చలమారెడ్డి పల్లె బైపాస్ దగ్గర స్విమ్మింగ్ పూల్ ప్రారంభం. సుబ్బారెడ్డి ఆహ్వానం మేరకు టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, హరి ఆధ్వర్యంలో కార్పొరేటర్ సుబ్బారెడ్డి, మానస, కుదుర్తన్ రెడ్డి, అరుణ, సూర్యనారాయణ, నాగేంద్ర కుమార్, టిడిపి నాయకులు నానాపల్లె నారాయణరెడ్డి, రాడ్ బెండర్ శంకర్, మునిస్వామి, రాయచోటి శ్రీకాంత్, చలమారెడ్డి పల్లె దాసు కరిముల్లా, అదురు రాజగోపాల్ రెడ్డి, అడ్వకేట్ గౌతమ్, కాజా, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసిన జిల్లా విద్యాధికారి.

ఆలూరు.. చిప్పగిరి మండల కేంద్రంలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షిని కలిసిన కర్నూలు జిల్లా డీఈవో మరియు ఆలూరు ఎంఈఓలు ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న 6 మండలాల ప్రభుత్వ పాఠశాలాల అభివృధి మరియు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని వాటిని కూడా భర్తీ చేయాలని కోరడం జరిగింది మరియు కేజీబీవీ బాలికల పాఠశాలలో 10 శాతం సీట్లు పెంచాలని డీఈవో శ్యామల్ పాల్ కి తెలియజేయడం జరిగింది స్పందించిన జిల్లా విద్యాధికారి కచ్చితంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి టీచర్ల కొరత లేకుండా చూస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు విద్యాధికారులు పాల్గొన్నారు..

# కొలిక్కి వస్తున్న పాస్టర్ ప్రవీణ్ కేసు

రాజమండ్రి ఏప్రిల్ 4, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు ఓ కొలిక్కి వచ్చింది కానీ, ఇంకా పూర్తి కాలేదు. అది కేవలం ప్రమాదమా, లేక ఆయన మరణానికి ఇంకేదైనా కారణం ఉందా అనే విషయంలో పోలీసులు ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వలేదు. ఈలోగా రకరకాల వీడియోలు మీడియాలో, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సీసీ టీవీ ఫుటేజీలు, ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటలు, టీస్టాల్ ఓనర్ చెబుతున్న మాటలు.. ఇలా ఇవన్నీ క్రోడీకరించి చూస్తే అది కేవలం ప్రమాదమే అనే విధంగా ఈ కేసుకి ఓ ముగింపు వచ్చే అవకాశం ఉంది.సీసీ కెమెరాల ఫుటేజీలను కూడా కొంతమంది నమ్మడం లేదు. అదే సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటల్ని కూడా కేఏపాల్ వంటి వారు నమ్మడం లేదు. ఒకవేళ ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిందే నిజమైతే, పాస్టర్ ప్రవీణ్ మద్యం మత్తులో ఉండి ఉంటే, ఆయన్ను అప్పుడే అరెస్ట్ చేసి ఉండాలి కదా అనేది పాల్ ప్రశ్న. డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది నేరం కాబట్టి.. ఆయనను అరెస్ట్ చేసి ఉండాలని, బండి నడిపేందుకు అనుమతించకుడా ఉండాల్సిందని అంటున్నారు పాల్. ఒకవేళ అప్పుడే ప్రవీణ్ ని ట్రాఫిక్ కానిస్టేబుల్ వారించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు కదా అని అంటున్నారు పాల్. అది యాక్సిడెంట్ కాదు, ముమ్మాటికీ హత్యేనంటున్నారు పాల్.ప్రవీణ్ పగడాల మృతి విషయంలో నిజాలన్నీ బయటకు రావాలని డిమాండ్ చేస్తున్నారు కేఏపాల్. తాను సుప్రీంకోర్టులో కేసు వేస్తానంటున్నారాయన. ఏపీ హైకోర్టుకి వెళ్తానని, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టులో ఈ విషయాన్ని రెయిజ్ చేస్తానని, సీబీఐ నుంచి ఎఫ్బీఐ దాకా విచారణ కోరతానని అంటున్నారు. తాను ఇవన్నీ చేయకముందే ఏపీ పోలీసులు నిజా నిజాలు బయటపెట్టాలంటున్నారు. ప్రవీణ్ సొంత సోదరి చెప్పిన మాటలు కాకుండా, ఎవరో ట్రాఫిక్ ఎస్సై చెబితే అతను ప్రవీణ్ పగడాల అని నమ్మేస్తారా అని ప్రశ్నిస్తున్నారు పాల్.ఎన్ని సీసీ టీవీ ఫుటేజీలు వచ్చినా నమ్మేది లేదని అంటున్నారు మాజీ ఎంపీ హర్షకుమార్. హర్షకుమార్ ఆరోపణలపై ఇప్పటికే ఓసారి ఏపీ పోలీసులు వివరణ కోరారు. ఆయన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలన్నారు. సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చాక ఆందోళన చేస్తున్న చాలామంది వెనక్కు తగ్గారు. కానీ హర్ష కుమార్ మాత్రం ఆ సీసీ టీవీ ఫుటేజీలు అన్నీ ఫేక్ అని అన్నారు. కావాలనే ఈ కేసుని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.అయితే ప్రవీణ్ భార్య, ఆయన సోదరుడు మాత్రం ఈ కేసు విషయంలో బయట వ్యక్తుల ఇన్వెస్టిగేషన్ ఇక ఆపేయాలని సూచించారు. ప్రవీణ్ మరణాన్ని కొందరు తమ సొంత ప్రయోజనాలకోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి పనులు ఆపేయాలని కోరారు.ఇప్పటి వరకు విడుదలైన సీసీ టీవీ ఫుటేజీలన్నిటిలో ప్రవీణ్ కుమార్ మాస్క్ తోనే ఉన్నారు. ఆయన్ను చూసిన వారు కూడా మాస్క్ ఉండగా చూశారు కానీ, మాస్క్ లేకుండా ఆయన ముమ్మాటికీ ప్రవీణే అని చెప్పేవారు లేరు. పోనీ వైన్ షాప్ లో ఉన్న వీడియోలు ఫేక్ అనుకుందాం. కానీ ఆయన లారీని ఢీకొని కిందపడిపోయిన వీడియోని ఎవరూ రీక్రియేట్ చేయలేరు కదా. అలా చేస్తే వారి ప్రాణాలకే ముప్పు కదా. సో ఆ వీడియోలను మార్ఫింగ్ అని అంత తేలిగ్గా కొట్టిపారేయలేం. ఈ సంఘటనపై మరోసారి ఏపీ పోలీసులు క్లారిటీ ఇచ్చే వరకు ఈ వాద ప్రతివాదాలు జరుగుతూనే ఉంటాయి. కోదాడలో 650, బెజవాడలో 872, ఏలూరులో 350 ఫోన్ పేపాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో పోలీసులు చిక్కుముడులు విప్పుతున్నారు. ఈ కేసులో పక్కా సాక్ష్యాలతోనే మీడియా ముందుకు వస్తున్న ఏపీ పోలీసులు.. అతను హైదరాబాద్ నుంచి బయల్దేరిన దగ్గరి నుంచి మరణించే వరకు ఎక్కడెక్కడ ఆగాడు అనే విషయాలు అన్నిటికి సమాధానాలను సీసీ కెమెరా ఫూటేజ్ తో చెప్పేస్తున్నారు. విజయవాడలో ప్రవీణ్ 4 గంటల సేపు ఆగిన విషయాన్ని బయటపెట్టిన పోలీసులు.. అతను ఎక్కడ ఉన్నాడు అనే విషయాలను ఫోటోలు, వీడియోలతో సహా చూపించారు.రాజమహేంద్రవరం చేరుకోవడానికి ముందు ప్రవీణ్ విజయవాడలో ఆగాడని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ వెల్లడించిన తర్వాత.. దానిపై పోలీసులు సాంకేతిక ఆధారాలను బయటకు తీసే ప్రయత్నం చేసారు. సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా ప్రవీణ్ ప్రతి కదలికను పోలీసులు బయటపెట్టారు. విజయవాడ, రాజమహేంద్రవరం పోలీసులు మొత్తం 300 కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు.అతను విజయవాడలో మద్యం కొన్నాడు అని గుర్తించారు. అంతకంటే ముందే కోదాడలో మద్యం కొన్నట్టు తేల్చేసారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరాడు. అదేరోజు మధ్యాహ్నం సమయంలో కోదాడలోని మద్యం దుకాణంలో రూ.650తో మద్యం సీసా కొనుగోలు చేసి, ఫోన్‌పే ద్వారా చెల్లించాడు అని సాక్ష్యాలను సేకరించారు. ఇక ఏపీలోకి అడుగు పెట్టడానికంటే ముందే అతను మద్యం తాగినట్టు గుర్తించారు. ఆయన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల–పరిటాల మధ్య అదుపుతప్పి పడిపోవడంతో బుల్లెట్ హెడ్‌లైట్ పగిలింది. అలాగే బండికి ఉన్న బంపర్ కూడా వంగింది. ప్రవీణ్ చేతులకు కూడా గాయాలయ్యాయి.ఆ తర్వాత విజయవాడ రూరల్ గొల్లపూడిలో పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయిన్చుకున్నాడు. అప్పటికే అతను మాట్లాడలేని పరిస్థితిలో.. ఉండి అక్కడి సిబ్బందికి సైగలు చేసాడు. ఈ విషయాన్ని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. అతను 8 వేళ్ళు చూపించగా? రూ.800కు పోయమంటారా అని సిబ్బంది మళ్లీ అడగగా.. కాదు అని తల ఊపాడు. ఎనిమిది లీటర్లు పోయమంటారా అంటే అడిగితే అవునని సంకేతం ఇస్తూ తల పైకి, కిందకు ఊపారట. దీనికి సంబంధించిన డబ్బులను కూడా అతను రూ.872 ఫోన్ పే చేశాడు.అక్కడికి వచ్చే సమయానికే అతని చేతులకు గాయాలు ఉన్నాయని.. బుల్లెట్ హెడ్‌లైడ్ ఊడిపోయి ఉందని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. పెట్రోల్ బంకు సీసీ కెమెరాల ఫుటేజీని పెట్రోల్ బంక్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకుని విచారించారు. ఆ తర్వాత ఆయన జాతీయ రహదారిపై దుర్గగుడి ఫ్లై ఓవర్, రాజీవ్‌గాంధీ పార్కు, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ మీదుగా బెంజిసర్కిల్ రెండో ఫ్లైఓవర్ ఎక్కి మహానాడు జంక్షన్‌కు చేరుకున్నాడు ప్రవీణ్. ఆ మార్గంలోని అన్ని సీసీ కెమెరాల్లో ప్రవీణ్ బుల్లెట్‌పై వెళ్తున్న దృశ్యాలు పోలీసులకు కనిపించాయి. మహానాడు కూడలి దాటాక రామవరప్పాడు రింగ్ వస్తుంది.ఇక్కడ సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులకు ప్రవీణ్ కనిపించలేదు. దీనితో ఈ సమయంలో ఏదో జరిగిందని అనుమానించిన పోలీసులు.. రామవరప్పాడు రింగ్‌కు పది మీటర్ల దూరంలోనే వోక్స్ వ్యాగన్ షోరూమ్‌కు ఎదురుగా జాతీయ రహదారిపై బుల్లెట్‌పై నుంచి ఆయన పడిపోగా అక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు అతడిని గుర్తించి అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావుకు విషయం చెప్పగా.. ఆయన అక్కడికి చేరుకొని.. పక్కన ఉన్న రెయిలింగ్ వద్ద కూర్చోబెట్టారు. ఆ తర్వాత పాస్టర్‌ను ఎస్ఐ నెమ్మదిగా నడిపించుకుంటూ వచ్చారు.బుల్లెట్‌ను ఆటోడ్రైవర్లు తోసుకుంటూ రింగ్ వద్ద ఉన్న ట్రాఫిక్ బూత్ దగ్గరకు తీసుకోవచ్చి.. ముఖం కడుక్కోవడానికి ఆయనకు ట్రాఫిక్ ఎస్ఐ నీళ్లు ఇవ్వగా.. ఆ తర్వాత బూత్ ఎదురుగా ఉన్న గడ్డిలో రాత్రి 8.20 గంటల వరకు పాస్టర్ నిద్రపోయాడు. ఆ తర్వాత మద్యం మత్తులో వాహనం నడపడం నేరమని ఎస్ఐ కౌన్సెలింగ్ ఇవ్వగా.. తర్వాత ఇన్నోటెల్ హోటల్ పక్కన ఉన్న టీస్టాల్ వద్దకు తీసుకెళ్లి టీ తాగించారు. టీ తాగిన తర్వాత ప్రవీణ్ బుల్లెట్‌పై ఏలూరు వైపు బయల్దేరి వెళ్ళగా.. ట్రాఫిక్ ఎస్ఐ వద్దని వారించినా ఆయన ఆగలేదు.అతను ట్రాఫిక్ ఎస్ఐతో కలిసి టీ తాగడానికి వెళ్లడం, తిరిగి ట్రాఫిక్ బూత్ వద్దకు వచ్చిన దృశ్యాలు ఇన్నోటెల్ హోటల్ సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇక ఆ తర్వాత టోల్‌గేట్లు దాటుకుని ఏలూరు చేరుకున్నాక అక్కడ టానిక్ వైన్స్‌లో మద్యం కొని, రూ.350 ఫోన్‌పే చేసినట్టు గుర్తించారు. అక్కడి వీడియోలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక ప్రయాణానికి పక్కా ఏర్పాట్లతోనే అతను బయల్దేరాడు. తలకు జావా కంపెనీ హెల్మెట్, కాళ్లకు తెలుపు రంగు బూట్లు, బుల్లెట్‌కు వెనుక ఒక బ్యాగ్ పెట్టుకుని బయల్దేరాడు.విజయవాడ వచ్చే వరకు చాలా చోట్ల ఆగినా సరే హెల్మెట్ తీయలేదు. రామవరప్పాడు రింగ్ సమీపంలో పడిన సమయంలో.. అతను ఎవరు అనేది ట్రాఫిక్ పోలీసులకు తెలియదు. బుల్లెట్ హెడ్‌లైట్ పగిలిపోయి వైరుతో వేలాడుతూ ఉండడం, సేఫ్టీ రాడ్లు వంగిపోవడం, చేతులకు కొట్టుపోయినట్టుగా గాయాలు ఉండటం, హెల్మెట్‌కు సొట్ట పడటంతో వీడియోలు, ఫొటోలు తీసారు. హెల్మెట్ అవగాహన కోసమే తాను ఫోటోలు తీసాను అని ఎస్సై వివరించారు.

సీసీ కెమెరాలు చూపించిన సమయాలు ఒకసారి చూస్తే..

24వ తేదీ సాయంత్రం 4.45 గంటలకు ప్రవీణ్ గొల్లపూడిలో పెట్రోలు బంక్‌కు చేరుకున్నారు.

5.13 గంటలకు మహానాడు కూడలిలో జాతీయ రహదారిపై సీసీ కెమెరాలో కనిపించారు.

5.30 గంటలకు పోలీసులు రామవరప్పాడు రింగ్ వద్ద ట్రాఫిక్ బూత్ వద్దకు తీసుకొచ్చారు.

5.30– 8.20 గంటల వరకు బూత్ ఎదురుగా గడ్డిలో నిద్రపోయారు.

రాత్రి 8.47 గంటలకు రామవరప్పాడు రింగ్ నుంచి ఏలూరు వైపు వెళ్లారు.



# సొంత టీమ్ ఏర్పాటు చేసే పనిలో లోకేష్

గుంటూరు, ఏప్రిల్ 4, టీడీపీ అధినేత, చంద్రబాబు నాయుడు త్వరలో 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన వయసు?80 ఏళ్లకు దగ్గర పడుతాయి. 2029 ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారో లేదో తెలియదు. శరీరం సహకరిస్తే పోటీ చేసే ఛాన్స్ లేకపోలేదు. చంద్రబాబు వయసు దృష్ట్యా?తెలుగుదేశం పార్టీ బలోపేతంపై నారా లోకేశ్ ఫోకస్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ మొత్తం లోకేశ్ చేతుల్లోకి వెళ్లిపోతోంది. ఇప్పటికే తెరవెనుక పార్టీకి అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక? ఆ తర్వాత కేబినెట్ కూర్పులోనూ లోకేశ్ ముద్ర స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత ఎమ్మెల్సీల ఎన్నిక?నామినేటేడ్ పోస్టుల భర్తీలోనూ లోకేశ్ చెప్పిన వారికి పదవులు వరించినట్లు పార్టీలో చర్చ నడుస్తోంది. అటు ప్రభుత్వంలో?ఇటు పార్టీలో లోకేశ్ చెప్పిందే సాగుతోంది. ప్రస్తుతం పార్టీలో లోకేశ్ కు ఎదురు చెప్పే నేతలే లేరు.2029 ఎన్నికల నాటికి పార్టీలోని పలువురు సీనియర్లకు ఉద్వాసన పలకాలని లోకేశ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలం పార్టీలో ఉండి?అనేక పదవులు అనుభవించిన నేతలను పక్కన పెట్టాలని ఓ అంచనా వచ్చినట్లు పార్టీ వర్గాలు కోడై కూస్తున్నాయి.



2029 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వీలయినంత ఎక్కువ మంది యువకులకు టికెట్లు ఇచ్చేందుకు మంత్రి లోకేశ్ మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లాల వారీగా నేతలను ఎంపిక చేసుకున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు కొత్త ముఖాలకు చోటు కల్పించి?తన మార్క్ ను చూపించుకున్నారు. 2029 ఎన్నికల నాటికి పూర్తి తన ప్రభావం ఉండేలా?ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకుంటున్నారు మంత్రి లోకేశ్. గత ఎన్నికల్లో అనేక మంది యువతకు టికెట్లు ఇచ్చారు. అందులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ హరీశ్ మాథుర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, పుత్తా చైతన్య రెడ్డి, టీడీపీ ఐటీ సెల్ ఇన్ చార్జ్, అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్ పాత్రుడు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది నేతలు ఉన్నారు.మంత్రి అచ్చెన్నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, దేవినేని ఉమా లాంటి వారికి?2029లో టికెట్లు ఇచ్చే ఛాన్స్ లేదని సమాచారం. మాజీ మంత్రి యనమలకు?ఆయన కూతురు, అల్లుడి చేసిన ఘనకార్యాలతో చెక్ పెట్టేశారు. దానికి తోడు ఆయన లేఖ రాసి సెల్ఫ్ గోల్ వేసుకున్నారు. ఇదే సమయంలో వయసు మీద పడిన నేతలతో పాటు వరుసగా పదవులు అనుభవించిన నేతలను లోకేశ్ గుర్తించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సీనియర్ నేతలను?వచ్చే ఎన్నికల్లో దూరం పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. పార్టీలో వరుసగా మూడుసార్లు పదవులు అనుభవించిన వారికి?2029 ఎన్నికల్లో టికెట్లు దక్కకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నారు. సీనియర్ నేతల అవినీతి, అక్రమాలపై నివేదికను తెప్పించుకున్నారట లోకేశ్. సుదీర్ఘ కాలంగా పాటు పార్టీలో ఉన్న వారి స్థానంలో కొత్త నేతలు, యువకులకు టికెట్లు ఇవ్వాలని నారా లోకేశ్ ఓ అంచనా వచ్చేసినట్లు తెలుస్తోంది.

# పార్టీకి తలనొప్పిగా మారిన కొలికపూడి



విజయవాడ, ఏప్రిల్ 4, టీవీ డిబేట్లు చూసి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే ఇలాగే ఉంటుంది. టీవీల్లో ఊకదంపుడు ప్రసంగాలు, సవాళ్లు చూసి ఇంతకంటే పోటుగాడు దొరకడు అనుకొని కొలికిపూడి శ్రీనివాసరావుకి కృష్ణాజిల్లా తిరువూరు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు చంద్రబాబు. అదే కొలికపూడి తిరువూరులో అందరినీ కెలికి కెలికి వదిలి పెడుతున్నాడు. కూటమి గెలిచిన 164 నియోజకవర్గాల్లో ఎక్కడ ఇలాంటి తలకుమాసిన వ్యవహారాలు చంద్రబాబుకు ఎదురు కాలేదు. ఒక్క తిరువూరు పేరు చెప్తే మాత్రం పార్టీలో అందరూ అమృతాంజనం బాటిల్స్ అందుకుంటున్నారు. అలా చెలరేగిపోయి సీఎం దగ్గర్నుంచి అందరికీ తలనొప్పిగా మారిపోయాడు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.చెప్పింది చేయకపోతే?. రాజీనామా చేసి పారేస్తా ఏదో ఒకటి తేల్చుకొని చెప్పండి అంటూ 40 ఇయర్స్ చంద్రబాబుకే డెడ్ లైన్ ఇచ్చిన ఏకైక ఎమ్మెల్యే కొలిక పూడి. చివరికి విసిగిపోయిఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారంలో చంద్రబాబు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది ప్రతిసారి తిరువూరులో పార్టీకి సంబంధించి తలెత్తే వివాదానికి ఎమ్మెల్యే ప్రధాన కారణం కావడంతో సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. ఇప్పటికే రెండు మూడుసార్లు ఎమ్మెల్యే తీరు మారుతుందని ఎదురుచూసినా ఎమ్మెల్యే తీరు మారకపోగా మరింత వివాదాస్పదంగా వ్యవహరించటంతో చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇకపై ఆయన విషయంలో వేచి చూసే ధోరణిలో ఉండకూడదనే నిర్ణయానికి అధిష్టానం వచ్చినట్టుగా పార్టీ వర్గాల మాట.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ విషయంలో పార్టీ అధిష్టానం ఇక ఉపేక్షించకూడదని నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది నియోజక వర్గం లో పార్టీ నేత మాజీ ఏఎంసీ చైర్మన్ రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే 48 గంటల్లోగా రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడం రాజకీయ చర్చకు దారితీసింది దీనితోపాటు కులానికి ఒక న్యాయం పార్టీ చేయటం ఏంటనీ బహిరంగంగానే కోలిక పూడి చేసిన విమర్శలు పార్టీ అధిష్టానానికి ఆగ్రహం తెప్పించాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎమ్మెల్యే బహిరంగంగా మాట్లాడటం, పార్టీ అధిష్టానానికి డెడ్లైన్ పెట్టడం, పార్టీపై నేరుగా విమర్శలు చేయడం అధిష్టాన సీరియస్ గా తీసుకుంది.ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కూడా కొలకపూడి శ్రీనివాస్ వల్ల పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడటంతో పాటు పార్టీ నాయకత్వం కూడా పలు విధాలుగా ఇబ్బంది పడుతుందని విషయాన్ని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు ఇప్పటికే పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు ఆయన వల్ల జరిగిన వివాదాస్పద ఘటనలు పార్టీకి జరిగిన డ్యామేజ్ అన్ని అంశాల పైన పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఎంపీ కేసీనేని చిన్ని అబ్జర్వర్లతో కూడిన కమిటీ చంద్రబాబుకి పరిస్తితి వివరించింది. పార్టీని గెలిపించిన కార్యకర్తల మనోభావాలకు అనుకూలంగా పనిచేయాల్సి ఉందని సభ్యులతో సీఎం అన్నారు. పార్టీ క్యాడర్, కమిటీ సభ్యుల నుండి వచ్చిన ఫిర్యాదులు అన్నిటిని పరిశీలించి కొలికపూడి విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ఆలోచనలో అధినేత చంద్రబాబు ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తిరువూరు నియోజకవర్గానికి చెందిన నేతలు పెద్ద ఎత్తున రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావును కలిసి కోలికపూడి శ్రీనివాస్ వల్ల తాము నియోజకవర్గంలో పడుతున్న ఇబ్బందులను వివరించారు ఆయనకి ప్రత్యామ్నాయంగా నియోజకవర్గంలో ఇన్చార్జిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే టిడిపి శ్రేణులను కేడర్ను పట్టించుకోవడంలేదని వైసిపి నాయకులతో కలిసి పని చేస్తున్నారని కులాల వారీగా క్యాడర్ను విభజించి తమ మధ్య వైషమ్యులు ల్యాలు సృష్టిస్తున్నారని కొలికపూడిపై ఫిర్యాదు చేశారు అధిష్టానం తరపున నియోజకవర్గం లో ఒక సమన్వయ కమిటీని కేడర్ కోసం ఏర్పాటు చేయటం పరిశీలించాలని రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాస్ ను కోరారు.తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు తాను తెప్పించుకున్న నివేదిక అంశాలు అన్నిటిని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి తదుపరి నిర్ణయం తీసుకుంటామని పల్లా పార్టీ క్యాడర్కు హామీ ఇచ్చారు

# సజ్జలకు ఏమైంది...



నెల్లూరు ఏప్రిల్ 4, వైసీపీ కీలక నేత, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కొన్నాళ్లుగా తెరపైకి రావడంలేదు. నిన్న జరిగిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల మీటింగ్ లో కూడా సజ్జల లేరు. వైసీపీలో సహజంగా ఇలాంటి మీటింగ్ లను ఏర్పాటు చేసేది, నిర్వహించేది కూడా ఆయనే, కానీ తాడేపల్లిలో జరిగిన ఈ మీటింగ్ కి ఆయన హాజరు కాలేదు. కొన్నాళుగా అస్సలు తాడేపల్లిలో జరిగే సమావేశాల్లో, బయట జగన్ పాల్గొనే కార్యక్రమాల్లో కూడా సజ్జల కనపడ్డం లేదు. అసలు సజ్జల ఎక్కడున్నారు, పార్టీ కార్యక్రమాలకు ఎందుకు హాజరు కావడంలేదు..వైసీపీ ఓడిపోయిన తర్వాత సజ్జలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆయన వల్లే పార్టీ ఓడిపోయిందని ఓ వర్గం విమర్శలు చేసింది. అయితే జగన్ ఈ మాటల్ని పట్టించుకోలేదు సరికదా సజ్జల ప్రయారిటీని ఆయన ఏమాత్రం తగ్గించలేదు. పార్టీ ఓడిపోయిన తర్వాత జరిగిన నిరసనలు, పార్టీ మీటింగ్ లలో కూడా సజ్జల కీలకంగా వ్యవహరించారు. దీంతో ఆయనను వేలెత్తి చూపించేవారు తర్వాతి కాలంలో సైలెంట్ అయ్యారు. ఇక సజ్జల తనయుడు భార్గవ్ రెడ్డికి పార్టీ సోషల్ మీడియా వింగ్ ని పూర్తిగా అప్పగించేయడం కూడా చాలామందికి ఇష్టం లేనట్టుగా ఉంది. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టుగా చూపించి, జగన్ ని భ్రమల్లో పెట్టి వాస్తవాలు తెలియకుండా చేసి పార్టీకి నష్టం జరిగేలా చేశారంటూ సోషల్ మీడియా వింగ్ పై కూడా విమర్శలు వచ్చాయి. కానీ జగన్ పట్టించుకోలేదు. ఆ తర్వాత పోసాని అరెస్ట్, విచారణలో ఆయన చెప్పిన విషయాలు కొన్ని సజ్జలకు వ్యతిరేకంగా ఉన్నాయి. పార్టీ వీడిన సీనియర్ నాయకుడు విజయసాయిరెడ్డి కూడా జగన్ చుట్టూ కోటరీ ఉందని చేసిన ఆరోపణలు కూడా వైరల్ గా మారాయి. ఆ తర్వాతే సజ్జల పార్టీ వ్యవహారాలకు కాస్త దూరం జరిగినట్టు తెలుస్తోంది. పార్టీ తరపున వాయిస్ వినిపించే ఆయన కొన్నాళ్లుగా మీడియా ముందుకు రావడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో కూడా కనపడ్డం లేదు. నిజంగానే జగన్ ఆయన్ను దూరం పెట్టారా లేదా అనేది తేలాల్సి ఉంది.ఒకవేళ తనకు తానే సజ్జల, జగన్ కి దూరంగా ఉన్నారా అనేది కూడా తేలాల్సి ఉంది. సహజంగా ఒక పార్టీలో ఇలాంటి ఆరోపణలు వస్తే.. కొన్నాళ్లు సదరు వ్యక్తి పార్టీకి దూరంగా ఉన్నట్టు సీన్ క్రియేట్ చేస్తారు. ప్రస్తుతం వైసీపీలో కూడా అదే జరుగుతోందా అనేది తేలాల్సి ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడ జగన్ ని అంటిపెట్టుకుని ఉన్న సజ్జల, 2024 ఓటమి తర్వాత కూడా కొన్నాళ్లు పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నారు. సడన్ గా ఇప్పుడు సైలెంట్ అవ్వడం వెనక ఏదో జరుగుతోందనే అనుమానం ఉంది. పరిస్థితులన్నీ చక్కబడిన తర్వాత ఆయన ఎంట్రీ ఇస్తారేమో తెలియాలి.కీలకమైన నేత కొన్నిరోజులుగా కనపడ్డం లేదు. సోషల్ మీడియాలో ఆయనపై వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై పార్టీ నేతలెవరూ స్పందించకపోవడం విశేషం. ఉద్దేశపూర్వకంగానే వారు స్పందించడంలేదా, లేక వారికి కూడా సరైన సమాచారం లేదా అనేది తేలాల్సి ఉంది. గతంలో పార్టీ చేపట్టే కార్యకలాపాలు, నిరసనలు, ప్రెస్ మీట్లలో మాట్లాడాల్సిన అంశాలు.. ఇలాంటివన్నీ సజ్జల నుంచే బయటకు వచ్చేవి. కానీ ఇప్పుడాయన లేకపోయినా నేతలు మీడియా ముందుకొస్తున్నారు. మరి ఈ ఆదేశాలు ఇచ్చేది ఎవరు, ఎవరి డైరక్షన్లో ఇవన్నీ జరుగుతున్నాయి. నేరుగా జగన్ నేతలతో మాట్లాడే అవకాశం లేదు. కార్యక్రమాల గురించి కబురందించడానికి, వాటిని సమన్వయ పరచడానికి కీలక నేత ఒకరు ఉండాలి. సజ్జల లేనప్పుడు ఆ పని ఎవరు చేస్తున్నారు..? ఇవన్నీ ఎలా జరుగుతున్నాయి..? మరికొన్నిరోజులాగితే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# సెకండ్ క్యాడర్ పైనే దృష్టంతా..

ఏలూరు, ఏప్రిల్ 4, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు ఇప్పుడు అసలు నాయకులకంటే కొసరు నాయకులే కీలకంగా మారినట్లు కనిపిస్తుంది. పెద్ద పెద్ద నేతలు పార్టీ ఓటమి పాలయిన నాటి నుంచి రోడ్డు మీదకు రావడానికి భయపడుతున్నారు. జగన్ హయాంలో మంత్రి పదవులను పొందిన వారు సయితం పార్టీ ఓడిపోయిన తర్వాత మాత్రం అందుబాటులో లేకుండా పోయారు. గత ఎన్నికల్లోనూ టిక్కెట్లు పొందిన వారిలో కొందరు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. మిగిలిన వారంతా మౌనంగానే ఉంటున్నారు. సీనియర్ నేతలు అని భావించిన వారు సయితం పార్టీ కోసం ముందుకు రాకపోవడంతో వైసీపీ పని ఇక అయిపోయినట్లేనని అందరూ అనుకుంటున్న సమయం వచ్చేసింది. అయితే ఇదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ద్వితీయ శ్రేణి నేతలు బలంగా నిలబడి పదవులను సాధించుకోవడంతో తిరిగి ఫ్యాన్ పార్టీ రైజ్ అవుతుందన్న అంచనాలు వినపడుతున్నాయి. దీంతో పాటు తాము మరోసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా ఈ సారి క్యాడర్ కు పూర్తి బాధ్యతలతో పాటు పదవులను కట్టబెడతానని జగన్ ఇస్తున్న హామీలు వర్క్ అవుట్ అవుతున్నట్లే కనపడుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ క్యాడర్ లో కొంత అసంతృప్తి అయితే నెలకొంది. అధికారంలో ఉన్ననాళ్లు తమను పట్టించుకోకపోవడంతో పాటు ఎమ్మెల్యేలు కూడా పవర్ లో ఉన్నప్పుడు క్యాడర్ ను పూర్తిగా విస్మరించడంతో ఐదేళ్ల పాటు జెండా కూడా పట్టుకోలేదు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వాలంటీర్లకే ప్రాధాన్యత ఇచ్చిన జగన్ క్యాడర్ ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేశారు. పోలింగ్ కేంద్రాలకు తీసుకు వచ్చి పార్టీకి అనుకూలంగా ఓటు వేయించడంలో కీలక పాత్ర పోషించే క్యాడర్ తో జనానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అందుకే గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద క్యాడర్ నిలబడలేదు. ఓటమి తర్వాత విషయం అర్థం కావడంతో జగన్ నష్ట నివారణ చర్యలుచేపట్టారు. తనకు కార్యకర్తలు ముఖ్యమని చెబుతూ ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా వారికి ప్రయారిటీ ఇస్తామని చెబుతూ కొంత వరకూ గాడిలో పెట్టగలిగారు. ప్రస్తుతం నేతలకంటే క్యాడర్ రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారుక్యాడర్ బయటకు వస్తుండటంతో నేతలు కూడా ఇక ఇళ్లు వదిలి బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగన్ కూడా త్వరలోనే జిల్లాలు, నియోజకవర్గాల వారీగా ముఖ్యమైన కార్యకర్తలతో సమావేశం జరిపి వారి ఫీడ్ బ్యాక్ మేరకు వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం కనిపిస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ముందస్తు వసూలుకు ప్రణాళిక---

### మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 04–ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ప్రారంభం కాగా, ముందస్తుగా ఆస్తి పన్ను వసూలు చేసేందుకు కసరత్తు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సారి కూడా ముందస్తుగా ఆస్తి పన్ను ఈ నెల లోపు చెల్లించిన పక్షంలో 5 శాతం రాయితీ ఇస్తారు. దీనిపై ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయని కమిషనర్ నిరంజన్ రెడ్డి శుక్రవారం ఒ ప్రకటన లో తెలిపారు.

## గ్రీవియన్స్ డే సిబ్బంది సంక్షేమానికే--

### నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా - - -



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 04–పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 10 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

## నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్--

### నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద. జావళి - -

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 04–నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లు అనగా నంద్యాల టౌన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు మహానంది, బండిఆత్మకూరు, గోస్పాడు, పాణ్యం మరియు గడివేముల పోలీస్ స్టేషన్ ల పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్టు అమలులో ఉన్నందున ఎవరైనా గానీ ఏవైనా సభలు, సమావేశాలు,ర్యాలీలు, ఉత్సవాలు , ధర్నాలు ,రాస్తారోకోలు నిర్వహించుకొదలచిన వారు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి తీసుకోవలయును.సభలు, ఊరేగింపులు మరియు బహిరంగ సభలను నియంత్రించకపోతే, శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతోపాటు ప్రజాజీవనానికి ప్రమాదం, ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.కావున పై పేర్కొన్న షరతులకు సంబంధించిన ఏదైనా ఉల్లంఘన చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది మరియు ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించవలసి ఉంటుంది మరియు పోలీసు చట్టంలోని 30 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. .



# విజిబుల్ పోలీసింగ్ పెంచడం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం.

### - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.



విభారే న్యూస్ ఏప్రిల్ 4 కర్నూలు జిల్లా ప్రతినిధి..డ్రంకన్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్ పై జిల్లాలో కొనసాగుతోన్న పోలీసుల చర్యలు బహిరంగ ప్రదేశాలలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై గట్టి నిఘా.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రత భావం పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. ద్విచక్రం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియజేస్తున్నారు.రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గత నెల (మార్చి) లో డ్రంకన్ డ్రైవ్ కేసులు 702 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1,753 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 1,000/- జరిమానా విధించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల పై, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం గట్టి నిఘా కొనసాగుతోనేది.గ్రామాలను సందర్శించి సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. డిజిటల్ అరెస్టు,జాబ్ ఫ్రాడ్స్ ,కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు , కోరియర్ ఫ్రాడ్స్,ఆధార్ కార్డు లింకప్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు.సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే గంటలోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని, సైబర్ క్రైమ్ పోర్టల్ cybercrime.gov.in లో నమోదు చేయాలని తెలియజేస్తున్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

# ఆపద సమయాలలో మహిళలకు ఉపయోగపడే శక్తి యాప్ పట్ల విస్తృతంగా అవగాహన చేయండి.

### - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.



విభారే న్యూస్ ఏప్రిల్ 04 విభారే న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి..మహిళలు/అమ్మాయిల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి అమల్లోకి తీసుకొచ్చిన శక్తి యాప్ పట్ల జిల్లాలో విస్తృతంగా అవగాహన చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లాలోని పోలీసు అధికారులు, శక్తి టీమ్స్ కు ఆదేశాలు జారీ చేశారు.ప్రతీ మహిళ తమ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందేలా చైతన్యం చేయాలన్నారు.శక్తి యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈనేపథ్యంలో జిల్లాలో గృహిణిలు,ఉద్యోగినులు, విద్యార్థినిలు,ఇలా వివిధ వర్గాల మహిళలు/అమ్మాయిలు శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసాచారి పర్యవేక్షణలో మహిళ పియస్ సిఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లాలో 5 శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేశారు.కర్నూలు,ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలో మహిళలు , చిన్నారుల పై జరుగుతున్న నేరాలను నియంత్రించడం కోసం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ రోజు ఆయా పాఠశాలలు,కళాశాలలు , షాపింగ్ మాల్స్ , సమావేశాలు, వీడియోలతో విద్యార్డులకు అవగాహన చేశారు.మహిళలకు శక్తి టీమ్ ద్వారా యాప్ ఉపయోగాలు,గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ క్రైమ్, ఫోక్సో ,సామాజిక మాధ్యమాల వినియోగం, అత్యవసర సేవలు - హెల్ప్ లైన్ నెంబర్లు, ఇతర మహిళా సంబంధిత నేరాలపై విద్యార్థినలకు, మహిళలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. డయల్ 112 / 1098/ 181,సైబర్ మోసాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహన కల్పించారు.

# రఘు వీరాకు ఘన స్వాగతం...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:–ఏప్రిల్ 4 మాజీ మంత్రి మరియు మాజీ పీసీసీ అధ్యక్షులు రఘు వీరారెడ్డి కర్నూల్ లో జరిగే జాతీయ రైతు సదస్సు కు వెళ్తూ మార్గమధ్యలో డోన్ పట్టణములో హ్యాంగ్ ఔట్ హోటల్ దగ్గర డోన్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ డోన్ అసెంబ్లీ ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటీ,డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్ ల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికడం జరిగింది. స్వాగతం పలికిన వారిలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పి జీవన్ బాబు,డోన్ మండల అధ్యక్షులు పి హుస్సేన్, బేతంచెర్ల మండల అధ్యక్షులు ధోని రామాంజనేయులు, ప్యాపీలి మండల అధ్యక్షులు శనగల మహేంద్ర నాయుడు,డోన్ పట్టణ అధ్యక్షులు శేఖర్,డిసిసి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, డిసిసి కార్యదర్శి శివరాముడు,నాగరాజ్, మధుసూదన్ రెడ్డి, సి.మధు, జి. నాగన్న,గిడ్డయ్య, కుమార్, ఏ. రమేష్, మద్దిలేటీ,ఓబులేష్,మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి---

### డీఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట రమణ---




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 04–: ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉంటూవైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ ఓ డాక్టర్ వెంకట రమణ అన్నారు. శుక్రవారం మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు . ఈ సందర్భంగా వైద్యులకు పలు సూచనలు సలహాలి చ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దస్త్రాలను పరిశీ లించి, మందుల నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు . అలాగే ఫ్రై డే – డ్రై డే కార్యకమాన్ని పర్యవేక్షించారు. ఎన్ సీ డి. సీడి సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసి మరియు సర్వే నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించినచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్కూల్ లో వున్నటువంటి విద్యార్థులకు రెగ్యులర్ గా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ,సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్లు---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 04–నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో సిబ్బంది సంక్షేమం కోసం వేసవి కాలంలో ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ పాయింట్స్ లలో మండుచున్న ఎండల్లో వేసవి తాపానికి తట్టుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి మరియు ఎండ వేడిమి వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు,వడదెబ్బ తగలకుండా ఉండేందుకు నంద్యాల కాత్యాయని మెడికల్ స్టోర్ మరియు సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ సౌజన్యంతో సిబ్బందికి నాణ్యమైన మిల్టన్ సెల్లో వాటర్ బాటిల్,కళ్ళజోడు, క్యాప్, సన్ స్క్రీన్ క్రీమ్, ఎలక్ట్రోల్ ప్యాకెట్స్ ను వాటిని క్యారీ చేయడానికి బ్యాగ్ ను శుక్రవారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితోపాటు సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ మారుతి కుమార్ , సెవెన్ హిల్స్ హాస్పిటల్ డైరెక్టర్ సుధా మోహన్ రెడ్డి , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా , సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్న , ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కోట్ల సుజాతమ్మ పుట్టినరోజు....





విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి:–ఏప్రిల్ 4 డోన్ మండల పరిధిలోని దొరపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పుట్టినరోజుని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాల చంద్రశేఖర్ యాదవ్, గోపాల్ యాదవ్, సుధాకర్ యాదవ్, మల్లికార్జున,బోయ తలారి శ్రీరాములు,ఈ రవి కుమార్ గౌడ్,ఎరుకుల రాముడు,బాల లోకేష్ యాదవ్ పాల్గొని కేక్ కట్ చేశారు అనంతరం స్కూల్ పిల్లలకు గ్రామ ప్రజలకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**